మహిళా కమిషన్

The Committee on status of Women in India అనేది మహిళలకు జాతీయ స్థాయి మహిళ కమిషన్ ఉండాలని సిఫారసు చేసింది. National Prespective Plan for Women మహిళల కోసం ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటు చేయాలని సూచించింది. వీటి సూచన మేరకు కేంద్ర ప్రభుత్వం 1990 మేలో National Women Commission Billను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఆమోదం తర్వాత ఆగస్టు 30, 1990న రాష్ట్రపతిచే ఆమోదం పొందింది. జనవరి 31, 1992న మొదటి జాతీయ మహిళ సంఘం ఏర్పాటైంది.

మహిళ కమిషన్‌లో అధ్యక్షురాలు, 5 సభ్యులు, మెంబర్ సెక్రటరీ ఉంటారు. వీరిని కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది. పదవీకాలం 3 సంవత్సరాలు. వీరిని ఎప్పుడైన తొలగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంది.

అధ్యక్షురాల్లు:

మొదటి – జయంతి పట్నాయక్ (1992-95)
రెండో – వి. మోహిని గిరి (1995-98)
మూడో – విభాపార్థసారధి (1998-2002)
నాల్గో – డా. పూర్ణిమా అద్వాని (2002-05)
ఐదో – డా. గిరిజా వ్యాస్ (2005-08)
ఆరో – డా. గిరిజా వ్యాస్ (2008-.....)

ప్రధాన విధులు:

1. మహిళలకు సంబంధించిన శాసన సంబంధ విషయాలు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో తగిన సలహాలు, సలోచనలు అందిస్తుంది.
2. మహిళలపై జరిగే అత్యాచారాలను పరిశీలిస్తూ వాటి నివారణకు ప్రభుత్వానికి తగిన సూచనలు చేస్తుంది.
3. మహిళ సంక్షేమానికై చేసిన చట్టాల పట్ల అవగాహన పెంపొందించి చైతన్యపరుస్తుంది.
4. మహిళ స్థితిగతులను అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తుంది.

ఈ కమిషన్ సివిల్ కోర్టు గల అధికారాలు కలిగి ఉంది. కమిషన్ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

మహిళా రిజర్వేషన్ బిల్లు

ప్రజలందరు ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములైతే ప్రజాస్వామ్యం విజయవంతమవుతుంది, సత్ఫలితాలనిస్తుంది. మన దేశంలో ప్రధానంగా మహిళ భాగస్వామ్యం పరిమితంగా ఉంది. వీరికి చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం లభించడం లేదు. ప్రస్తుతం మన చట్టాల్లో సుమారుగా 11 శాతం మాత్రమే వీరి ప్రాతినిధ్యం ఉంది. ప్రాతినిధ్యాన్ని పెంచేందుకే మహిళ బిల్లును ప్రతిపాదించారు.

ఈ బిల్లు మొట్టమొదట 2006లో దేవెగౌడ ప్రభుత్వం 85వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. వివిధ కారణాల ద్వారా ఆమోదం పొందలేదు. ఆ తర్వాత యూపీఏ ప్రభుత్వం 2008లో 108వ రాజ్యాంగ సవరణ బిల్లుగా ప్రవేశపెట్టింది. ఇది రాజ్యసభలో మాత్రమే ఆమోదం పొందింది. ఆమోదం పొంది అమల్లోకి వస్తే చట్ట సభల్లో 33.3 శాతం ప్రత్యేక సీట్లు కేటాయించబడతాయి.

మహిళా సంక్షేమం

మాదిరి ప్రశ్నలు

1. కింది వారిలో ఒకరు జాతీయ మహిళ అధ్యక్షురాలిగా పని చేయలేదు. **(గ్రూప్ -2, 2008)**
   ఎ) జయంతి పట్నాయక్ బి) రమాదేవి
   సి) మోహినిగిరి డి) పూర్ణిమా అద్వాని

సమాధానం : బి

2. స్త్రీ సంక్షేమ శాఖను కేంద్రంలో ఎపుడు ఏర్పాటు చేశారు?
   ఎ) 1980 బి) 1985
   సి) 1992 డి) 1993

సమాధానం : బి

3. గ్రామీణ మహిళ, పిల్లల అభివృద్ధికై ''డ్వాక్రా'' పథకాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం?
   ఎ) ఇందిరాగాంధి ప్రభుత్వం బి) రాజీవ్ గాంధి ప్రభుత్వం
   సి) వి.పి. సింగ్ ప్రభుత్వం డి) వాజ్‌పాయ్ ప్రభుత్వం

సమాధానం : ఎ

4. గృహహింస నిషేధ చట్టం అమలులోకి వచ్చిన సంవత్సరం?
   ఎ) 2004 బి) 2005
   సి) 2006 డి) 2007

సమాధానం : సి

5. కింది ఆర్టికల్స్‌లో మహిళ సంక్షేమంతో సంబంధం గల నిబంధన?
   ఎ) 15 బి) 23
   సి) 42 డి)పైవన్నీ

సమాధానం : డి

6. మన రాష్ట్రంలో మహిళ కమిషన్ ఎప్పుడు ఏర్పాటు చేశారు?
   ఎ) 1993 బి) 2004
   సి) 2005 డి) ఏదీకాదు

సమాధానం : సి

7. మహిళకు స్థానిక ప్రభుత్వాలలో రిజర్వేషన్ 33.3% నుంచి 50% పెంచేందుకు ప్రతిపాదించారు. దీన్ని గురించి తెలియజేయు ఆర్టికల్ ఏది?
   ఎ) 243 (ఎ) బి) 243 (ఐ)
   సి) 243 (కె) డి) 243 (టి)

సమాధానం : డి

8. ప్రస్తుత జాతీయ మహిళ కమిషన్ అధ్యక్షురాలు?

ఎ) పూర్ణిమ అద్వాని　　బి) సుష్మాస్వరాజ్

సి) అంబిక సోని　　డి) గిరిజా వ్యాస్

సమాధానం : డి

9. మన రాష్ట్ర మహిళ కమిషన్ మొదటి అధ్యక్షురాలు?

ఎ) నేదురుమల్లి రాజ్యలక్ష్మి　　బి) నిర్మల రెడ్డి

సి) రేణుక చౌదరి　　డి) మేరీ రవీంద్రనాథ్

సమాధానం : డి